# మనసు తడి ఆరనీకు



ఓంప్రకాశ్ నారాయణ వడ్డి

కథలు 23

# మనసు తడి ఆరనీకు

## మరి కొన్ని కథలు

ఓంప్రకాశ్ నారాయణ వడ్డి

ఓంప్రకాశ్ ప్రచురణాలయం
మచిలీపట్నం - 521 001

# మనసు తడి ఆరనీకు

**మరికొన్ని కథలు**

రచన: **ఓంప్రకాశ్ నారాయణ వడ్డి**

**Manasu tadi aaraneeku** (Anthology of Small Stories)
By : Omprakash Narayan Vaddi
e-mail: omprakashvaddi@gmail.com

© రచయిత

ముద్రణ: **శ్రీ నందన నామ సం॥ ఫాల్గుణ హోళీ పూర్ణిమ**
**27 మార్చి 2013**

ప్రచురణ: **ఓంప్రకాశ్ ప్రచురణాలయం**
28/553, జలాలు పేట,
మచిలీపట్నం - 521001, కృష్ణాజిల్లా
ఫోన్: 99896 28999, 99854 74888

ముఖచిత్రం: **అన్వర్**

ముద్రణ: **ఆకృతి ఆఫ్‌సెట్ ప్రింటర్స్**
1-1-191, చిక్కడపల్లి, హైదరాబాద్.

ప్రతులకు : **సాహిత్యనికేతన్**
3-4-852, కేశవనిలయం,
బర్కత్‌పురా, హైదరాబాద్ - 27
దూరవాణి : 040-27563236

**సాహిత్యనికేతన్**
గవర్నర్‌పేట, ఏలూరు రోడ్
విజయవాడ - 520 002
దూరవాణి : 0866-6667421
మరియు
**అన్ని ప్రధాన పుస్తక కేంద్రాలలో**

**వెల: రూ. 90/-**

# వీరు లేక నేను లేను!



నాన్న వడ్డి చంద్రశేఖరరావు, అమ్మ అరుణ సత్యవతి

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .



గురుతుల్యులు శ్రీ వడ్లమూడి రామమోహనరావు

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

# విషయ సూచిక

| | | |
|---|---|---|
| రచయిత పరిచయం | - ఆచార్య కొలకలూరి ఇనాక్ | V |
| లోచూపు | - విహారి | XI |
| కథల వెనుక కథ | - వడ్డి విజయసారథి | XV |
| ఈ పుస్తకం ఎందుకు? | - ఓంప్రకాశ్ నారాయణ | XX |

1. నాణానికి రెండో వైపు 1
2. దిల్ హై తో బస్ 8
3. అమ్మ అమ్ముడుపోలేదు 14
4. దారితప్పిన కోయిలా... రా ఇలా! 20
5. ఆత్మావలోకనం 25
6. జాలికోల్పోయిన మనిషి 34
7. కోరిక 41
8. రేపటి పోరుడు 47
9. ఓ కోకిల పునరాగమనం 52
10. అంతర్నేత్రం 61
11. సత్యం బ్రూయాత్ 66
12. మబ్బువీడని చంద్రుడు 73
13. నేస్తం... నా కంతే కావాలి!! 84
14. సీతాపతికి జ్ఞానోదయమైంది 92
15. క్షమయా ధరిత్రీ 97
16. మనకీ అనుభవం చాలదా!? 102
17. నా కంటితో చూడు 106
18. స్వేచ్ఛ 110
19. మనసుతడి ఆరనీకు 119
20. నిన్నలా మొన్నలా లేదురా 128
21. మనలో ఒకడు కాదు 134
22. మనవాడేనా 142
23. మార్నింగ్ వాక్ 150

# నాణానికి రెండో వైపు...

**"శ**నివారాలనీ, సోమవారాలనీ ఉపవాసం పేరుతో అర్థాకలితో పడుకుంటే మీ ఆరోగ్యం ఏం కానూ!" అంది మా ఆవిడ చిరుకోపాన్ని ప్రదర్శిస్తూ.

"నా నమ్మకాలు నావి. నన్నిలా వదిలేద్దూ" అన్నాను.

"అలా కాదండీ. కనీసం టిఫిన్ అయినా చేయండి" అంది ప్రేమగా.

మా ఆవిడకు నేనంటే విపరీతమైన ప్రేమ, అనురాగమూన్నూ. అయితే స్త్రీకి సహజ సిద్ధంగా ఉండే బిడియం కారణంగా బయట పడదేమోనని నాకు అప్పుడప్పుడూ అనుమానం వస్తుంటుంది. ఉదాహరణకు ఇవాళ సంగతే తీసుకోండి! అందరు భార్యలూ ఇంత శ్రద్ధగా భర్తల ఆకలి గురించి, ఆరోగ్యం గురించి పట్టించుకుంటారా... లేదు గదా! అయినా మా ఆవిడకు నేనంటే ఉన్న ప్రత్యేకమైన అభిమానం కొద్దీ ఇలా మందలిస్తూ ఉంటుంది. పడుకోబోయే ముందు నా ఇష్ట దైవం ఆ ఏడుకొండల వాడికి నమస్కరించి పడుకున్నాను. ఇవాళ ఒంటిపూటే భోజనం చేశానేమో, వెంటనే నిద్ర పట్టేసింది.

అసలైన దేవుడు అడగకుండానే భక్తులకు వరాలిస్తాడు. అదేం చిత్రమో హఠాత్తుగా మెలుకువ వచ్చి చూస్తే, సాక్షాత్తు వెంకటేశ్వర స్వామే చిద్విలాసంగా నవ్వుతూ నా కళ్ళ ముందు నిలబడి ఉన్నాడు. నిజం చెప్పొద్దూ... ఎంత దేవుడైనా ఇంత హఠాత్తుగా బెడ్ రూమ్‌లో ప్రత్యక్షమైతే కంగారుగానే ఉంటుంది కదా! కాస్త తత్తరపడి 'ఏమిటి స్వామీ... నేను తలుచుకోకుండానే ఇలా ప్రత్యక్షమయ్యారు' అని అడిగేశాను కాస్త ధైర్యాన్ని కూడగట్టుకుని.

"సుబ్రహ్మణ్యం నీకు నేను చాలా రుణపడి ఉన్నానయ్యా. నువ్వు ఉద్యోగం సంపాదించుకున్నప్పటి నుండీ ప్రతి శనివారం ఉపవాసం ఉంటూనే వస్తున్నావ్. ఎప్పుడైనా ఏదైనా కోరిక కోరుకుంటే తీర్చేసి, నీ రుణం తీర్చుకుందామనుకుంటే దుంపతెగ... నువ్వసలు నన్ను ఒక్క కోరికా కోరవేమయ్యా!?" అన్నాడాయన నా నిజాయితీని నిలువుటద్దంలో చూపెడుతూ!

"ఏదో చిన్నప్పటి నుంచీ కలియుగ దైవం అనే ఫీలింగ్‌తో మీరంటే నాకు కాస్త ఇది. అంతేకానీ కోరికలు కోరేటందు కంటండీ నేను ఉపవాసం ఉంటోంది. పోద్దురూ... నాకేం కోరికలు లేవు" అని కరాఖండిగా చెప్పేశాను స్వామితో.

నన్ను అంత తేలిగ్గా వదిలితే ఆయన కలియుగ దైవం ఎట్లా అవుతాడు!

'ఠట్... వీల్లేదు... నువ్వు కోరిక కోరుకోవాల్సిందే. నేనీ రాత్రి నీకు ఓ వరం ఇవ్వాల్సిందే' అన్నాడాయన టేబుల్ మీద ఉన్న ఒనీడా టీవీని పక్కకు జరిపి ఆ ఖాళీ స్థలంలో సెటిలైపోతూ.

"నేను ప్రేమించిన అమ్మాయితో పెళ్ళి జరిగేలా చేశావ్! మంచి ఉద్యోగం దక్కించావ్!! పండంటి కొడుకునిచ్చావ్!!! స్వామీ... నాకు ఇంతకంటే ఏం కావాలి? నన్నొదిలేయ్" అన్నాను.

"ఇవన్నీ నేనిచ్చినవి కాదయ్యా! మీ మనుషులతో ఇదే తంటా! వెధవ పనులు చేసి దేవుడిలా తలరాత రాశాడని మా మీద నెడతారు. మీరు కష్టపడి పైకొచ్చి అంతా దేవుడి దయ అంటారు. మీ మీద మీకే నమ్మకం ఉండదు. నాన్నా! సుబ్బు!! నువ్వు ఏదో ఒకటి కోరుకోకుంటే గానీ నేనివాళ నిన్ను వదిలి వెళ్ళను" అన్నాడాయన కాస్త సీరియస్‌గా.

'దేవుడికి కోపం వస్తే కష్టం కదా'ని నేనే ఓ మెట్టు దిగాను చివరకు.

నిజానికి నా మనసులో ఎప్పటి నుండో ఓ సందేహం ఉంది. మా ఆవిడ నన్ను అమితంగా ప్రేమిస్తూ కూడా, ఆ విషయాన్ని బయటకు వ్యక్తపరచడం లేదేమోనని! ఆమె తన మనసులో నా గురించి ఏం అనుకుంటుందో తెలిస్తే బాగుండునని రోజు మొత్తం మీద ఒకసారి అయినా అనుకుంటూ ఉంటాను.

ఎంతైనా దేవుడు కదా! నా మనసులో కోరికను ఇట్టే కనిపెట్టేశాడాయన. 'ఓకే సుబ్బూ! నీ కోరిక డన్! మీ ఆవిడ నీ గురించి మనసులో ఏం అనుకుంటుందో ఈ క్షణం నుంచి నీకు తెలిసి పోతుంది. మీ ఆవిడ మాట వినైనా ఇకనుండి శనివారాలు ఉపవాసం మానేసి, నన్ను రుణ విముక్తుడ్ని చెయ్' అన్నాడాయన ఎన్టీయార్‌లా ఎడమచేతితో ఆశీర్వదించి అంతర్ధానం అవుతూ.

కొంపదీసి ఈ తతంగం అంతా మా ఆవిడో, మా చిన్నోడో గమనించలేదు కదా అని తలతిప్పి చూశాను. దేవుడి దయ వల్ల వాళ్ళిద్దరూ గాఢ నిద్రలో ఉన్నారు. 'హమ్మయ్య' అని ఓ నిట్టూర్పు విడిచి నిద్రలోకి జారిపోయాను.

* * *

పొద్దున్నే పాలవాడి కేకతో మెలకువ వచ్చింది.

'పాలండోయ్' అన్న పొలికేక నా చెవులకు చేరగానే అలవాటుగా – "సుధా! పాలవాడొచ్చాడు. కాస్త పాలు పోయించుకో" అని ఆర్డరేసి, ఇటు తిరిగి పడుకున్నాను.

*‘అబ్బా... మంచి నిద్రలో లేపుతారు! ఏం ప్రతి రోజూ నేనే లేచి పాలు పోయించు కోవాలా? ఓ పూట మీరు పోయించుకుంటే కరిగిపోతారేం?’* అన్న మాటలు వినిపించాయి. ఎప్పుడూ వినని ఈ వాయిస్‌కు కాస్త కంగారు పడి సుధ వైపు చూశాను. మెళ్లో ఉన్న మంగళ సూత్రాలను కళ్ళకు అద్దుకుంటోంది భక్తిగా. పెదాలు కదలడం లేదు. మరి ఈ మాటలెక్కడి నుండి వచ్చాయ్!? అప్పుడు గుర్తొచ్చింది. రాత్రి స్వామివారు సెలవిచ్చారు కదా... మా ఆవిడ మనసులోని విషయాలు ఇవాళ నుండి నాకు తెలిసిపోతాయని. బహుశా ఆ మనసు వాయిస్ అయి ఉంటుంది! అనుకున్నాను.

సుధ రోజూ పొద్దున్నే పాలు  పోయించుకునేప్పుడు నన్నిలా తిట్టుకుంటుందన్న మాట! అనుకున్నాను.

కళ్ళకు మంగళ సూత్రాలు అద్దుకునే ఆ చర్యకు, మనసు పలికే మాటకు ఎంత వ్యత్యాసం ఉందీ! అనిపించింది. ఇంతలో చిన్నగా కునుకు పట్టేసింది. రోజూలానే ఆరు గంటలయ్యే సరికీ పేపర్ బాయ్ డైలీ పేపర్ విసిరేసి పోయాడు. మంచం మీద నుండి లేచి వీధి తలుపు దగ్గరకు వెళ్ళి పేపర్ తెచ్చుకోవాలంటే బద్ధకంగా అనిపించింది. చిన్నాగాడు ఇంకా నిద్రలేవలేదు. సుధ వంటింట్లో కాఫీ కాస్తున్నట్టుగా ఉంది.

“సుధా... కాస్త పేపర్ అందుకో” అని పిలిచాను.

*‘పేపర్ రాగానే చదవడానికి తయారు! చదివేప్పుడు లేని బద్ధకం మంచంమీద నుండి లేచి నాలుగు అడుగులువేసి పేపర్ తెచ్చుకోవడానికి ఎందుకో!? పొద్దున్నే ఆర్డర్లేయడానికి ఏం వెనకాడరు... మగ మహారాజు కదా!?’* అన్న వాయిస్ వినిపించింది. ఏమిటీ... సుధ మనస్సే ఇలా ఫీలవుతోంది!?  అని ఆశ్చర్యపోయాను.

ఇంతలో బెడ్‌రూమ్‌లోకి ఓ చేతిలో కాఫీ కప్పుతో, మరో  చేతిలో పేపర్‌తో సుధ ప్రత్యక్షం అయింది. అప్పుడే తలస్నానం చేసిందేమో ముంగురుల నుండి నీళ్ళు బొట్టు బొట్టుగా కారుతున్నాయి. తలకు చుట్టుకున్న తడి టవల్ జాకెట్ వెనక భాగాన్ని తడిపేసింది. నుదుట పెట్టుకున్న సిందూరం బంగారంలా మెరిసిపోతోంది. ఇవాళ సుధ పూర్తిగా కొత్తగా కనిపిస్తోంది.

“గుడ్‌మార్నింగ్! బెడ్ కాఫీ రెడీ” అంది నవ్వుతూ. ఓ చేతిలో పేపర్‌ని, మరో చేతిలో కాఫీ కప్పునీ పెట్టి. సుధ మనసు వ్యక్తం చేసే భావాలకు, ఈ శుభోదయ అభినందనలకూ ఎంత తేడా! ఆ ఆలోచనను పక్కన పెట్టి, సుధని హృదయానికి హత్తుకొందామనుకుంటే వేడి వేడి కాఫీ కప్పు చేతిలో పెట్టి నా శరీరంలోని వేడిని చప్పున చల్లార్చేసింది.

“ఇవాళ దేవిగారు ముగ్ధమనోహరంగా కనిపిస్తున్నారే!” అన్నాను.

“అటువంటిదేమీ లేదే!?” అంది చిరునవ్వుతో కనురెప్పలను భారంగా మూసి తెరుస్తూ.

'ఆ.. ఈ కబుర్లకేం తక్కువలేదు...హు' అంది సుధ మనసు.

'ఓరి దేవుడో... ఏమిటీవేళ అంతా యాంటీ క్లయిమాక్స్‌గా ఉంది' అనుకున్నాను.

నా మీదుగా వంగి చిన్నాగాడిని లేపి, భుజాన వేసుకుని వెళ్ళింది. ఆవిడ గారి చర్యలను కళ్ళప్పగించి చూసి ఆస్వాదించడం తప్ప నేనేం చేయగలిగే స్థితిలో లేను.

మా ఆవిడ చిన్నాగాడి తయారీలోనూ, నేను పేపర్ చదవడంలోనూ పడిపోయాం. చిన్నా స్నానం పూర్తి కాగానే సుధ డ్రస్సింగ్ రూమ్‌లోకి వచ్చింది. నేను బాత్‌రూమ్‌లోకి వెళ్ళాను. వేడి నీళ్ళు రెడీగా ఉండటంతో ముఖం కడుక్కుని, గబగబా స్నానం కానిచ్చేశాను. అప్పుడు గుర్తుకొచ్చింది! కొత్తగా గుర్తుకొచ్చేదేముంది!! రోజూ జరిగే ప్రహసనమే...

"సుధా కాస్త టవల్ అందుకో" అని కేక వేశాను.

'*అబ్బ! ఎంత ప్రేమగా పిలిచారండీ!! మీకు కాఫీలు, పేపర్లు, టవల్స్ ఇవ్వడమే కదా మా పని*' అంది సుధ మనసు.

బాప్‌రే! ఏమిటీ రివల్యూషన్! నా ఒంటిమీద ఉన్న తడి అంతా ఒక్కసారి ఆవిరైపోయింది.

"త్వరగా తల తుడుచుకోండి. ఆనక మళ్ళీ జలుబు చేస్తుంది. వెంటనే వచ్చేస్తే వేడి వేడి ఇడ్లీలు రెడీగా ఉన్నాయి" అంది టవల్ నా భుజంమీద వేసి వయ్యారంగా వెనుదిరుగుతూ.

నా మొహంలో కదలాడుతున్న భావాలను సుధ గమనించకుండా టవల్‌ను అడ్డం పెట్టుకుని బాత్‌రూమ్ నుండి బయటపడ్డాను.

రోజూలానే తలకు కాస్త నూనె రాయమని సుధని పిలుద్దామని అనుకున్నాను కానీ, నాకే ఎందుకో కాస్త భయం అనిపించింది. ఆ మనసు ఏ భావాలను వ్యక్తం చేస్తుందోనని నేను నూనె రాసుకొని తల దువ్వుకుని ఉతికిన లుంగీ కట్టుకుని వాలు కుర్చీలో ఆదివారం అనుబంధం చదువుతూ కూర్చున్నాను.

ఇంతలో సుధ ప్లేట్లో ఇడ్లీలు పెట్టుకుని వచ్చింది. ఎన్నైనా చెప్పండి... సుధ చేసే అన్ని టిఫిన్లు ఒక ఎత్తు. ఈ ఇడ్లీలు ఒకెత్తు. ఆప్యాయత, అనురాగాలను కలబోసి నా కోసమే ప్రత్యేకంగా ఇలా వండుతుందా అనిపిస్తుంది. చిన్నప్పటినుండి నాకు మా అమ్మ చేసే ఇడ్లీలంటే తెగ ఇష్టం. వాటికి ఏ మాత్రం తగ్గకుండా సుధ ఇడ్లీలు చేస్తుంటుంది. ఇడ్లీల గురించి ఆలోచిస్తూనే.. ఓ అరడజను లాగించేశాను.

"ఏమిటో! ఆదివారం పొద్దున్నే కాస్త కారప్పొడి, నెయ్యి వేసుకుని నువ్వు చేసిన ఇడ్లీలను తింటుంటే... జన్మధన్యం అయిపోయినట్టే ఉంటుంది సుధా, నా కోసమే నువ్వు ఇంత అద్భుతంగా ఇడ్లీలు చేయడం....' నా మాట ఇంకా పూర్తి కాలేదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=1658](http://kinige.com/kbook.php?id=1658)**

* * *